## క్లుప్తంగా

### సాయిబాబాకు పూజలు

కడియం: దుళ్లలోని సాయిబాబా ఆలయ వార్షికోత్సవం గురువారం ఘనంగా నిర్వహించారు. స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. లక్ష పత్రి పూజ, హోమం బాదంపూడి వేంకటశివయ్య ఆధ్వర్యంలో చేపట్టారు. గ్రామపెద్దలు, భక్తుల ఆధ్వర్యంలో అన్నసమారాధన జరిగింది.

### హుకుంపేట సొసైటీ సందర్శన



హుకుంపేట సొసైటీలో ప్రగతిని ఆరా తీస్తున్న నాబార్డు జనరల్ మేనేజర్ మూర్తి తదితరులు

రాజమహేంద్రవరం రూరల్: ది హుకుంపేట ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం(సొసైటీ)ని గురువారం నాబార్డు జనరల్ మేనేజర్ ఎస్.మూర్తి, నాబార్డు డీడీఎం సోమినాయుడు సందర్శించారు. అనంతరం నాటు కోళ్ల పెంపకం ట్రైనింగ్ పొందిన సభ్యులకు సర్టిఫికెట్లను అందజేశారు. సంఘం ఆర్థిక పరిస్థితిని అడిగి తెలుసుకుని సంతృప్తి వ్యక్తం చేశారు. శ్రీరాంపురంలో కడక్ నాథ్ కోళ్ల ఫారం సందర్శించి, వాటి ప్రయోజనాలు, సూచనలు అడిగి తెలుసుకున్నారు. సంఘ అధ్యక్షుడు బొప్పన సుబ్బారావు, పర్సన్లు చీరా రాజు ఏలూరి లోకేష్, సంఘ సీఈవో బొడ్డేటి రాంబాబు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

### జస్టిస్ జ్యోతిర్మయికి సన్మానం

కంబాలచెరువు(రాజమహేంద్రవరం): జిల్లా ప్రధాన న్యాయమూర్తిగా పనిచేసి హైకోర్టు న్యాయమూర్తిగా వెళుతున్న జస్టిస్ పి.వెంకటజ్యోతిర్మయికి రాజమండ్రి బార్ అసోసియేషన్‌లో గురువారం ఘనంగా సన్మానించారు. పదోన్నతిపై వెళ్తున్న జ్యోతిర్మయి, బార్ అసోసియేషన్ కౌన్సిల్ సభ్యులు ముప్పాళ్ల సుబ్బారావు, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఇళ్ల శివప్రసాద్ సన్మాన సభలో మాట్లాడారు. న్యాయమూర్తులు, న్యాయవాదులు పాల్గొన్నారు.

### రేపు మోటారుసైకిళ్ల వేలం

ఆల్కాట్‌తోట (రాజమహేంద్రవరం రూరల్): జిల్లా స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో రాజమహేంద్రవరం నార్త్‌స్టేషన్ పరిధిలో సారా, ఇతర నేరాల్లో పట్టుకున్న 17 మోటారుసైకిళ్లను శనివారం స్టేషన్ ఆవరణలో వేలం నిర్వహించనున్నారు. ఈ విషయం ఇన్‌స్పెక్టర్ పి.వి.రమణ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. వేలంలో పాల్గొనున్నవారు ఆధార్‌కార్డు జిరాక్స్‌తో పాటు, రూ.5వేలు ధరావత్తు చెల్లించాలన్నారు. వేలంలో వాహనాలు దక్కించుకున్నవారు పాడిన మొత్తాన్ని వెంటనే చెల్లించాలని, 18 శాతం జీఎస్టీ కూడా డిప్యూటీ కమిషనర్, విజయవాడ జీఎస్టీ నంబర్‌కు జమ చేయాలన్నారు. ఇతర వివరాలకు 91777 44055 నంబర్‌ను సంప్రదించాలని ఆయన తెలిపారు..

### నేడు విద్యుత్‌కు అంతరాయం

రాజమహేంద్రవరం సిటీ: అత్యవసర పనుల నిమిత్తం నగరంలో శుక్రవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకూ విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడనుందని ఏపీఈపీడీసీఎల్ ఈఈ నక్కపల్లి శ్యామ్యూల్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. దీని ప్రభావంతో పీఅండ్‌టీ కాలనీ, ఐదు నంబర్ బస్టాండు, కోరుకొండ రోడ్డు, రాజాథియేటర్, క్వారీ సెంటర్, టీవీ రోడ్డు , కొంతమూరు, భవానీపురం, రామదాస్‌పేట, పనసచెట్టు సెంటర్, సంజీవ్‌నగర్ ఏరియాలకు విద్యుత్ సరఫరా ఉండదన్నారు.

### మహిళా పరిరక్షణకు కృషి చేద్దాం

రాజమహేంద్రవరం సిటీ: సమాజంలో మహిళలపై జరుగుతున్న అన్యాయాలను అరికట్టేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జేసీఐ రాజమహేంద్రవరం గోదావరి అధ్యక్షుడు శివకుమార్ పిలుపునిచ్చారు. గురువారం జేసీఐ రాజమహేంద్రవరం గోదావరి ఆధ్వర్యంలో మహిళా పరిరక్షణకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దిశ పోలీసు స్టేషన్ ఎస్ఐ రేవతి, 100 మంది మహిళలు హాజరయ్యారు. జేసీఐ రాజమహేంద్రవరం గోదావరి, సెక్రటరీ కృష్ణ చైతన్య, ప్రాజెక్ట్ చైర్మన్ రాజీ జైన్, మెంబర్స్ డాక్టర్ అనసూరి ప్రియాంక, డాక్టర్ కళాధర్ తదితరులు పాల్గొన్నారు.

### కుల జనగణన చేపట్టాలి

ప్రకాశం నగర్: ఓబీసీ కుల జనగణన చేపట్టాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేశన శంకరరావు పేర్కొన్నారు. గురువారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 1881 నుంచి 1931 వరకూ క్రమం తప్పకుండా ప్రతి పదేళ్లకు జనాభా లెక్కల సేకరణలో కులగణన జరిగినట్టుగా ఉందని, ఆ తర్వాత ఇప్పటివరకూ జనాభ లెక్కల సేకరణలో బీసీ కులజనగణన జరగలేదన్నారు. ఇప్పుడు కులగణన జరగాలని కోరారు. ఈ సమావేశంలో గుర్రం ద్వారకా శేఖర్, మీసాల గోవిందరావు, జి.తులసిరావు, దొమ్మేటి సోమ శంకరరావు, కందికొండ అనంత్ తదితరులు పాల్గొన్నారు.

### ఎంపీ భరత్‌ను కలిసిన బీసీ సంక్షేమ సంఘ అధ్యక్షుడు కేశన

రాజమహేంద్రవరం రూరల్: రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు కేశన శంకరరావు మర్యాదపూర్వకంగా వైఎస్సార్ సీపీ పార్లమెంటరీ చీఫ్ విప్, రాజమహేంద్రవరం ఎంపీ మార్గాని భరత్ రామ్ ను కలిశారు. గురువారం వీఎల్ పురం మార్గాని ఎస్టేట్ ప్రాంగణంలోని తన కార్యాలయంలో ఎంపీ భరత్‌ను కేశన కలిసి జ్ఞాపిక అందజేశారు. ఈ కార్యక్రమంలో రాజమండ్రి నగరంలోని పలువురు బీసీ నేతలు పాల్గొన్నారు.



వైఎస్సార్ సీపీ రూరల్ నియోజకవర్గ కార్యాలయంలో మాట్లాడుతున్న చందన నాగేశ్వర్



కడియం ఎంపీడీవో కార్యాలయంలో గణతంత్ర వేడుకలు



కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జరిగిన ఆత్మీయ విందులో కలెక్టర్ మాధవీలత దంపతులతో పాటు పాల్గొన్న జక్కంపూడి రాజా, మేడపాటి షర్మిలారెడ్డి, చందన నాగేశ్వర్

# దేశ ఔన్నత్యాన్ని కాపాడుకుందాం

- ఎంపీ మార్గాని భరత్‌రామ్
- ఘనంగా గణతంత్ర దినోత్సవం



ఎంపీ కార్యాలయంలో జాతీయ జెండాను ఎగుర వేస్తున్న ఎంపీ మార్గాని భరత్‌రామ్

రాజమహేంద్రవరం రూరల్: ఎంతో పవిత్రమైన మన భారతదేశ ఔన్నత్యాన్ని కాపాడాల్సిన బాధ్యత మనందరిపై ఉందని వైఎస్సార్ సీపీ పార్లమెంటరీ చీఫ్ విప్, రాజమహేంద్రవరం ఎంపీ మార్గాని భరత్ రామ్ అన్నారు. గురువారం నగరంలోని మార్గాని ఎస్టేట్స్ ప్రాంగణంలోని ఎంపీ కార్యాలయంలో 74వ గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎంపీ భరత్‌రామ్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, ప్రసంగించారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ వివిధ దేశాలలో పర్యటించి అక్కడి పాలన, రాజ్యాంగంపై పూర్తి అధ్యయనం చేశారన్నారు. వాటన్నింటికీ మించి మేలైన, మన దేశ విలువలు కాపాడేలా అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరిగేలా ఎంతో విలువైన రాజ్యాంగాన్ని ఈ దేశ పౌరులకు అందించారన్నారు. బీసీ జేఏసీ చైర్మన్ మార్గాని నాగేశ్వరరావు, నగర పార్టీ అధ్యక్షుడు అడపా శ్రీహరి, రాష్ట్ర తెలికుల,గాండ్ల కార్పొరేషన్ చైర్‌పర్సన్ సంకిన భవానీప్రియ, ఖాదీబోర్డు వైస్ చైర్మన్ పిల్లి నిర్మల, శ్రీఅన్నపూర్ణ రాజమహేంద్రవరం అర్బన్ ఎండీయూ యూనియన్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఆరే చిన్ని, పాలిక శ్రీనివాస్, నక్కా శ్రీనగేష్, ఎన్వీ శ్రీనివాస్ పాల్గొన్నారు.

**పేదల సంక్షేమ, అభివృద్ధికి సీఎం జగన్ కృషి**

రాజమహేంద్రవరం రూరల్: భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ రూపొందించిన రాజ్యాంగానికి అనుగుణంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేదల సంక్షేమం, ఆర్థికాభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్నారని వైఎస్సార్ సీపీ రూరల్ కోఆర్డినేటర్ చందన నాగేశ్వర్ పేర్కొన్నారు. గురువారం స్థానిక చందన గార్డెన్స్‌లో వైఎస్సార్ సీపీ రూరల్ నియోజకవర్గ కార్యాలయంలో ఆయన ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి మింది నాగేంద్ర, రాష్ట్ర సంచార జాతుల కార్పొరేషన్ డైరెక్టర్ షకీలా బేగం, హితకారిణి సమాజం డైరెక్టర్ సరితా రాణి, ఇన్నీసుపేట కో–ఆపరేటివ్ బ్యాంకు వైస్ చైర్మన్ గేడి అన్నపూర్ణ రాజు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

స్థానిక కవలగొయ్యిరోడ్‌లోని ది ఫ్యూచర్‌కిడ్స్ పాఠశాలలో గణతంత్ర వేడుకలు నిర్వహించారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. పాఠశాల డైరెక్టర్ రవిబాబు యేలేటి, చైర్‌పర్సన్ విజయకుమారి యేలేటి, ప్రిన్సిపాల్ శేషగిరిధర్ మల్లవరపు, డీన్ హర్షిణి, వైస్ ప్రిన్సిపాల్ సైదా, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. బొమ్మూరులోని 220 కేవీ సబ్‌స్టేషన్‌లో సూపరింటెండెంట్ ఇంజినీర్ ఏ.గురుబాబు జాతీయపతాకాన్ని ఎగురవేశారు. జిల్లా విద్యా శిక్షణసంస్థ(డైట్), తాడితోటలోని చందన నాగేశ్వరరావు కార్పొరేషన్ ప్రాథమిక పాఠశాలలో గణతంత్ర వేడుకలు జరిగాయి.

**సీటీఆర్ఐ:** గణతంత్ర దినోత్సవం నగరంలో ఘనంగా నిర్వహించారు. కలెక్టర్ కార్యాలయంలో గురువారం జాయింట్ కలెక్టర్ తేజ్‌భరత్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన జేసీకు పోలీసులు తొలుత గౌరవ వందనం అందజేశారు. అనంతరం మహాత్మా గాంధీ, డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. జిల్లా కలెక్టరేట్ అధికారులు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఆర్ట్స్ కళాశాలలో జరిగిన వేడుకల్లో వివిధ స్కూల్స్‌కి చెందిన ప్రదర్శనలు ఆహుతులను విశేషంగా ఆకట్టుకున్నాయి. వివిధ దేశభక్తి గీతాలకు నృత్యం చేసిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.



జాతీయ పతాకానికి వందనం చేస్తున్న మునికుమారి తదితరులు

**హితకారిణి సమాజం ఆధ్వర్యంలో..**

స్థానిక వై.జంక్షన్ వద్ద ఉన్న ఆనంద గార్డెన్స్‌లోని హితకారిణి సమాజం కార్యాలయంలో హితకారిణి సమాజం చైర్మన్ కాశి బాల మునికుమారి, దేవదాయ శాఖ సహాయ కమిషనర్ కె.విజయలక్ష్మి ఆధ్వర్యంలో గణతంత్ర వేడుకలు నిర్వహించారు. చైర్మన్ మునికుమారి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఎం.విశాలాక్షి, పి.శశిబాల, వై.ప్రభాకర్‌రావు, పి.అప్పన్న ఉత్తమ అధ్యాపకుల అవార్డుతో, వి.తేజస్వినిని ఉత్తమ ఉద్యోగి అవార్డుతో సత్కరించారు.

**రుడా కార్యాలయంలో...**

రాజమహేంద్రవరం అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (రుడా) కార్యాలయంలో రుడా చైర్‌పర్సన్ మేడపాటి షర్మిలరెడ్డి భారత జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. రుడా వైస్ చైర్మన్ కె.దినేష్‌కుమార్, వైఎస్సార్‌సీపీ సిటీ అధ్యక్షుడు అడపా హరి రుడా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**కడియం:** మండలంలో గణతంత్ర దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు జెండా వందనం చేశారు. గణతంత్ర దినోత్సవ ప్రాధాన్యతను వివరించారు. కడియం మండల పరిషత్ కార్యాలయం వద్ద జెండాను ఎగురవేశారు. ఎంపీడీవో కె.రత్నకుమారి, ఎంపీపీ వెలుగుబంటి ప్రసాద్, ఈవోపీఆర్‌డీ లక్ష్మి, ఎంఈవో లజపతిరాయ్, ఏఓ కె.చంద్రరావు, కార్యాలయ సిబ్బంది కార్యక్రమంలో పాల్గొన్నారు. జేగురుపాడు సర్పంచ్ యాదల సతీష్ చంద్రస్టాలిన్ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల్లో జాతీయ జెండాను ఎగురవేశారు. పొట్టిలంకలో శాప్ డైరెక్టర్ భీమిరెడ్డి నాగేంద్ర జెండాను ఎగురవేశారు.

**సీఆర్పీఎఫ్‌లో..**

కంబాలచెరువు: స్థానిక పోలీసు కార్యాలయం వద్ద ఉన్న సీఆర్పీఎఫ్ 42 బెటాలియన్ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవం ఘనంగా నిర్వహించారు. 41వ బెటాలియన్ కమాండెంట్ సతీష్‌కుమార్ ఆధ్వర్యంలో త్రివర్ణ పతాకానికి గౌరవ వందనం చేశారు. సెకండ్ ఇన్ కమాండెంట్ సురేష్‌బాబు, డిప్యూటీ కమాండెంట్ బి.రత్నమ్మ, జగదీష్‌సింగ్ షేక్‌వాల్, డాక్టర్ నితిన్‌జెల్లీ, ఎ.సందీప్‌రెడ్డి పాల్గొన్నారు.


**ఆర్ట్స్ కళాశాలలో..**

స్థానిక ఆర్ట్స్ కళాశాలలో త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసి గౌరవ వందనం చేశారు. కళాశాల ప్రిన్సిపాల్ సీహెచ్.కృష్ణ ఎన్‌సీసీ విద్యార్థుల కవాతును పరిశీలించి గౌరవ వందనం స్వీకరించారు.

**ధవళేశ్వరం:** ధవళేశ్వరం పోలీస్‌స్టేషన్ వద్ద సీఐ కె.మంగాదేవి,పంచాయతీ కార్యాలయం వద్ద గ్రామ కార్యదర్శి డి.సూరిబాబు జాతీయ జెండాలను ఆవిష్కరించారు.








జిల్లా కలెక్టర్ మాధవీలత చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకుంటున్న ఎస్ఈబీ అసిస్టెంట్ సూపరింటెండెంట్ రాంబాబు, రూరల్ ఎంపీడీవో రత్నకుమారి, రాజవోలు అగ్రికల్చర్ అసిస్టెంట్ దుర్గబాబు, ఏఎస్సై నాగేశ్వరరావు, హెడ్ కానిస్టేబుల్ శ్రీను, హెల్త్ సూపర్‌వైజర్ రమాదేవి

# అధికారులకు ఉత్తమ సేవా పురస్కారం

రాజమహేంద్రవరం రూరల్: జిల్లాలో వివిధ శాఖలలో ఉత్తమ సేవలు అందించిన అధికారులకు కలెక్టర్ డాక్టర్ మాధవీలత గురువారం ఆర్ట్స్ కళాశాల మైదానంలో ప్రశంసాపత్రాలను అందించారు. జిల్లా స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ బ్యూరో అసిస్టెంట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ సూపరింటెండెంట్ ఎం.రాంబాబు, నార్త్‌స్టేషన్ ఇన్‌స్పెక్టర్ పాలిక వెంకటరమణ, ఎస్‌డీఈవో సీసీ జొన్నపల్లి ఈశ్వరరావు, ఎన్‌ఫోర్స్‌మెంట్ హెడ్‌కానిస్టేబుల్స్ మన్నెం శ్రీనివాసరావు, రాయుడు ఏడుకొండలు, బొక్కా గంగాధరరావు, దొంగ సుబ్బారావు పురస్కారాలు అందుకున్నారు. రాజమహేంద్రవరం ఎంపీడీవో కె.రత్నకుమారి, ధవళేశ్వరం పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ కె.సుధాకర్, రాజమహేంద్రవరం జాయింట్ సబ్‌రిజిస్ట్రార్ కె.కమలప్రియ, ఆర్‌అండ్‌బీ డీఈ బి.వి.మధుసూదనరావు, విద్యుత్‌శాఖ డి–6 అసిస్టెంట్ ఇంజినీర్ పడాల వి.నారాయణరెడ్డి, డీఎల్‌డీవో కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ వై.జయకుమార్‌రాజు, పిడింగొయ్యి హార్టీకల్చర్ అసిస్టెంట్ జి.ప్రసన్నకుమార్‌లు కలెక్టర్ చేతులమీదుగా ప్రశంసాపత్రాలు అందుకున్నారు. గుంటూరులోని రాష్ట్ర వ్యవసాయ కమిషనర్ కార్యాలయంలో రాజవోలు అగ్రికల్చరల్ అసిస్టెంట్ కె.దుర్గబాబు వ్యవసాయశాఖ కమిషనర్ హరికిరణ్ చేతుల మీదుగా ప్రశంసాపత్రం అందుకున్నారు.

**ధవళేశ్వరం:** విధి నిర్వహణలో విశిష్ట సేవలందిస్తున్న ధవళేశ్వరం ఏఎస్సై అయినవిల్లి నాగేశ్వరరావు, హెడ్‌కానిస్టేబుల్ బత్తిన శ్రీనివాసులు(మీసాల శ్రీను)లు గణతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రశంసా పత్రాలు అందుకున్నారు. కలెక్టర్ కె.మధవీలత ప్రశంస పత్రాలను నాగేశ్వరరావు, మీసాల శ్రీనులకు అందజేశారు. ప్రశంస పత్రాలు అందుకున్న నాగేశ్వరరావు, మీసాల శ్రీనులను డీఎస్పీ ఎం.శ్రీలత, సీఐ కె.మంగాదేవి, సిబ్బంది అభినందనలు తెలియజేశారు.

**కడియం:** మండల పరిధిలో వివిధ ప్రభుత్వ శాఖలకు చెందిన ఐదుగురి సిబ్బందికి ఉత్తమ సేవా పురస్కారాలు లభించాయి. రిపబ్లిక్‌డేను పురస్కరించుకు కలెక్టర్ మాధవీలత చేతుల మీదుగా వారు ఈ పురస్కారాలను అందుకున్నారు. పురస్కారం పొందిన వారిలో కడియం ప్రభుత్వ ఆసుపత్రి ఫిజియోథెరిపిస్టు కె.రాజేష్, హెల్త్ సూపర్‌వైజర్ ఎస్‌వీ రమాదేవి, పోలీస్ కానిస్టేబుల్ ఎం .సురేష్‌కుమార్, తహసీల్దార్ కార్యాలయం కంప్యూటర్ ఆపరేటర్ జి.సరిత, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం సీనియర్ అసిస్టెంట్ ఎస్.సత్యవేణి అవార్డులు అందుకున్నారు.

### జైలు వార్డర్ కుటుంబానికి ఆర్థిక సాయం



కుటుంబ సభ్యులకు ఆర్థికసాయం చేస్తున్న డీఐజీ రవికిరణ్

కంబాలచెరువు(రాజమహేంద్రవరం): రాజమహేంద్రవరం సెంట్రల్ జైలులో గణతంత్ర దినోత్సవం గురువారం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా కోస్తాంధ్ర జైళ్ల శాఖ డీఐజీ ఎం.రవికిరణ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఈనెల ఒకటో తేదీన మృతి చెందిన జైలు వార్డర్ జంగా రాజ్‌కుమార్ కుటుంబ సభ్యులకు రూ.2,58,500 ఆర్థికసాయాన్ని అందజేశారు. కార్యక్రమంలో జైలు సూపరింటెండెంట్ రాజారావు, డిప్యూటీ సూపరింటెండెంట్ రాజకుమార్, జైలర్ రమణ, జైలు వైద్యాధికారి పీతాని కోమలి పాల్గొన్నారు.

### షార్ట్‌ఫిలిమ్స్‌తో మంచి గుర్తింపు

సినీ కమెడీయన్ డాక్టర్ భద్రం



గోదావరిమూవీ ఆర్టిస్ట్ అసోసియేషన్ లోగోను ఆవిష్కరిస్తున్న సినీ కమెడీయన్ భద్రం

ఆల్కాట్‌తోట (రాజమహేంద్రవరం రూరల్): షార్ట్‌ఫిలిమ్స్ ద్వారా ప్రతి ఒక్కరికీ నటుడిగా ఎదిగేందుకు మార్గం లభిస్తుందని సినీ కమెడీయన్ డాక్టర్ భద్రం పేర్కొన్నారు. స్థానిక ప్రకాష్‌నగర్ లేడీస్‌క్లబ్‌లో గోదావరి మూవీ ఆర్టిస్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 'కళాకారుల ఆత్మీయ కలయిక' కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. అనంతరం గోదావరి మూవీ ఆర్టిస్ట్ అసోసియేషన్ లోగోను ఆవిష్కరించారు. ఇన్ఫర్మేషన్ షార్ట్‌ఫిలిమ్‌ను రిలీజ్ చేసి, అసోసియేషన్ సభ్యులకు గుర్తింపు కార్డులను అందించారు.

### తిన్న ఇంటి వాసాలు లెక్కపెట్టే తత్వం ఆదిరెడ్డిది



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న వైఎస్సార్ సీపీ నాయకులు

రాజమహేంద్రవరం సిటీ: బీసీ, ఎస్సీ, ఎస్టీ మైనారిటీలకు జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం ఏమీ చేయలేదంటూ మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అవాస్తవాలు మాట్లాతున్నారని, ఇది సరైన విధానం కాదని వైఎస్సార్ సీపీ నాయకులు ధ్వజమెత్తారు. బీసీ సంక్షేమానికి అనేక సంస్కరణలతో పాటు పలు పథకాలు ప్రకటించి అమలు చేస్తున్నప్పటికీ టీడీపీకి చెందిన మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అవాస్తవాలు ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నక్కా శ్రీనగేష్ మాట్లాడుతూ తిన్న ఇంటి వాసాలు లెక్కపెట్టే వ్యక్తిత్వం కలిగిన వ్యక్తులకు ఆదిరెడ్డి అప్పారావు ఉదాహరణగా నిలుస్తారన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో వైఎస్సార్ సీపీ నుంచి బీసీలకు గుర్తింపు ఇచ్చే విధంగా మొట్టమొదటి ఎమ్మెల్సీ స్థానాన్ని ఆయనకు కట్టబెట్టిందన్నారు. బీసీ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తిగా పదవి పొందిన ఆయన జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వంపై వక్రభాష్యం పలుకుతున్నారని ఇది సరైన విధానం కాదన్నారు. బీసీ సంక్షేమానికి పునాదిగా ఆదిరెడ్డి అప్పారావుకు సీటు కేటాయించారన్నారు. బీసీలకు 56 కార్పొరేషన్లు పెట్టి వారిని రాజకీయంగా ఉన్నతస్థాయికి చేర్చిన ఘనత జగన్‌మోహన్‌రెడ్డిదన్నారు. అవకాశవాదంతో ఆదిరెడ్డి మాట్లాడడం మానుకోవాలని నక్కా శ్రీనగేష్ హితవు పలికారు. గాండ్ల తెలుకుల కార్పొరేషన్ చైర్‌పర్సన్ సంకిన భవానీప్రియ, వైఎస్సార్‌సీపీ బీసీ సెల్ చైర్మన్ మజ్జి అప్పారావు, నగర ప్రత్యేక అధికార ప్రతినిధి హబీబుల్లా ఖాన్, దాసి వెంకట్రావు, కుక్కా తాతబ్బాయి, గుత్తుల భాస్కర్, రొక్కం త్రినాథ్ తదితరులు పాల్గొన్నారు.

### బీజేపీతోనే దేశాభివృద్ధి

కోలమూరులో కేంద్ర సహాయ మంత్రి చౌహాన్



కోలమూరులో సమావేశంలో మాట్లాడుతున్న కేంద్రమంత్రి దేవ్‌సింహ్ చౌహాన్

రాజమహేంద్రవరం రూరల్: బీజేపీతోనే దేశాభివృద్ధి సాధ్యమని కేంద్ర సమాచార ప్రసార శాఖ మంత్రి దేవ్ సింహ్‌చౌహాన్ పిలుపునిచ్చారు. కోలమూరు గ్రామంలో ఎస్సీకాలనీలో బీజేపీ నాయకులు ఉందుర్తి సువిశ్వేశ్వరరావు ఇంటి వద్ద నిర్వహించిన అవసరాల రామారావు శక్తి కేంద్రం ప్రముఖల సమావేశంలో కేంద్ర సమాచార ప్రసార శాఖ మంత్రి దేవ్‌సింహ్‌చౌహాన్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ముందుగా గ్రామంలోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్, బాబూజగ్జీవన్‌రామ్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. తదనంతరం అనారోగ్యంతో బాధపడుతున్న బీజేపీ సీనియర్ నాయకులు జినిపే గంగరాజును పరామర్శించారు. జిల్లా ఐటీ సెల్ కన్వీనర్, శక్తి కేంద్ర ప్రముఖ్ పడాల హతీరాం ఆధ్వర్యంలో కోలమూరు ఎస్సీ కాలనీలో 50 మంది బీజేపీలో చేరారు. బీజేపీ కిసాన్ మోర్చా నాయకులు పడాల ఆంజనేయులు, పిన్నమరెడ్డి నారాయణ, జిల్లా అధ్యక్షుడు బొమ్ముల దత్తు, మండల అధ్యక్షుడు యానాపు ఏసు, ప్రవాస యోజన జిల్లా కన్వీనర్ కురగంటి సతీష్, రాష్ట్ర ఉపాధ్యక్షులు రేలంగి శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

**సీటీఆర్ఐ:** గోదావరి గట్టున ఉన్న ఉమామార్కండయేశ్వరస్వామి వారిని కేంద్ర సహాయ మంత్రి చౌహాన్ గురువారం దర్శించుకున్నారు. ఆలయ ఈఓ శ్రీనివాస్ ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు.

### ట్రస్టు సేవలు అభినందనీయం

- జిల్లా వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు జక్కంపూడి రాజా
- కోఆర్డినేటర్ చందనతో కలిసి బ్యాడ్మింటన్ టోర్నీ ప్రారంభం



టోర్నీని ప్రారంభిస్తున్న జక్కంపూడి రాజా, చందన నాగేశ్వర్

కడియం: క్రీడలను ప్రోత్సహిస్తున్న పల్ల వెంకన్న చారిటబుల్ ట్రస్టు సేవలు అభినందనీయమని జిల్లా వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు, రాజానగరం ఎమ్మెల్యే జక్కంపూడి రాజా అన్నారు. ట్రస్టు ఆధ్వర్యంలో కడియపులంక టీఎస్ఎం ఇండోర్ స్టేడియంలో బ్యాడ్మింటన్ టోర్నీని ఏర్పాటు చేశారు. ఈ టోర్నీని వైఎస్సార్ సీపీ రూరల్ కోఆర్డినేటర్ చందన నాగేశ్వర్‌తో కలిసి గురువారం జక్కంపూడి రాజా ప్రారంభించారు. ఈ సందర్భంగా జక్కంపూడి, చందనలు ముందుగా క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. కొద్దిసేపు బ్యాడ్మింటన్ ఆడారు. రెండు విభాగాలుగా జరుగుతున్న ఈ పోటీల్లో ఉభయ గోదావరి జిల్లాలకు చెందిన క్రీడాకారులకు పోటీపడుతున్నారు. మూడు రోజుల పాటు టోర్నీ జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. ట్రస్టు ప్రతినిధులు, ఐఎస్ఏ మాజీ అధ్యక్షుడు పల్ల సుబ్రహ్మణ్యం, పల్ల వెంకటేష్, నర్సరీ రైతులు తిరుమలశెట్టి బాబు, ఈలి బేబి, మాజీ సర్పంచ్ సాపిరెడ్డి సూరిబాబు, నాయకులు పాల్గొన్నారు.

### మెడికల్ షాపుల సంఘం నూతన కార్యవర్గం

కడియం: మండలంలో మెడికల్ షాపుల సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక గురువారం జరిగింది. స్థానిక వెలుగుబంటి రామచంద్రరావు కల్యాణ మండపంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కొండేటి శ్రీనివాసరావు (బాబి), సెక్రటరీగా లక్కింశెట్టి సత్యనారాయణ, ట్రెజరర్‌గా నగేష్‌లను ఎన్నుకున్నారు.